తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
సోమవారం 06 అక్టోబర్ 2025
పేజీలు : 8

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఇండియన్ క్రికెటర్,మాజీ చీఫ్ సెలక్టర్ ఎంఎస్కె ప్రసాద్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్ క్రికెట్ గ్రౌండ్‌లో ఎంఎస్కె ప్రసాద్ ఇంటర్నేషన్ క్రికెట్ అకాడమీ సూర్యాపేట ఆధ్వర్యంలో ఎంఎస్కె ఐసీఏ అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్‌ను గత పది రోజుల పాటు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులు అందించి మాట్లాడారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల వల్ల ఆరోగ్యంతో పాటు శారీరక ధారుడ్యం,మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఫ్రీడమ్ క్రికెట్ అకాడమీ నల్లగొండ వారికి మొదటి బహుమతిని, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ సూర్యాపేట వారు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.బెస్ట్ బ్యాట్ మెన్‌గా డి.విష్ణు, బెస్ట్ బౌలర్‌గా రోషన్, ఎంవీపీ ఆజాం, బెస్ట్ ఫీల్డర్ అఖిలేష్ యాదవ్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో అర్జున్ అవార్డు గ్రహిత నాగపురి రమేష్, నల్లగొండ జిల్లా సెక్రటరీ సయ్యద్ అమీన్ బాబా, డాక్టర్ సందీప్, మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ భరత్, హెడ్ కోచ్ ఉస్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో వెనక్కి తగ్గం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మధిర మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి









మధిర అక్టోబర్ 05 (జనంసాక్షి): మధిర మండలంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పర్యటించారు. మొదటగా ఆత్కూరు లో కఠంపాటి సురేష్ దంపతులను ఆశీర్వదించారు. అలాగే ఇళ్లూరు మాజీ సర్పంచ్ రామారావు కుమారదుని ఆశీర్వదించడం జరిగింది. సిద్దినేనిగూడెం లో వేమిరెడ్డి లక్ష్మారెడ్డి ఇటీవల మృతిచెందగా కుటుంబంను పరామర్శిచ్చాడం జరిగింది. సైదల్లిపురం లో నెల్లూరు పెద్ద పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాంబాబు, డి సి బి డైరెక్టర్ ఐలూరు వెంకటేష్ రెడ్డి మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు కిషోర్ సిదినేని గూడెం సొసైటీ ప్రెసిడెంట్ కటికల సీతా రామిరెడ్డి దేవిశెట్టి రంగా ఎన్నం కోటేశ్వరరావు అమరవాది సత్యనారాయణ రెడ్డి బాలు జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి గారు పాల్గొన్నారు.

## వాడపల్లి క్షేత్రంలో నదిలో మాజీ మంత్రి అస్థికలు నిమజ్జనం



తుంగతుర్తి అక్టోబర్ 5 (జనంసాక్షి) మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అస్థికలను ఆదివారం వాడపల్లి లోని కృష్ణ, తుంగభద్ర, మూసి సంగమం వద్ద నదిలో నిమజ్జనం చేశారు. ఈ మేరకు దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ రెడ్డి తన కుటుంబ సభ్యులతో వెళ్లి అర్చకుల వేదమంత్రోచారణల నడుమ శాస్త్రోక్తంగా తన తండ్రి అస్థికలను కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి సోదరులు గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, కాంగ్రెస్ నాయకులు భాస్కర్, జన్నారెడ్డి ప్రతాపరెడ్డి, చక్రం రాజేశ్వరరావు, ఎండి అంజాద్ అలీ, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలిపి గుంతలు పూడ్చిన యువకులు

### గ్రామస్తుల అభినందనల వెల్లువ

బూర్గంపహాడ్ అక్టోబర్ 05 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- యువకులు చేయి.. చేయి కలిపి గ్రామంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చి ఆదర్శంగా నిలిచారు. బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన పలువురు యువకులు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై పట్టణాలలో ఉద్యోగాలు చేస్తున్నారు. దసరా పండుగ కావడంతో ఇళ్లకు వచ్చారు. స్నేహితులతో కలిసి శ్రీ దుర్గా దేవి నవరాత్రులలో ఆనందంగా గడిపారు. ఇదిలా ఉండగా గ్రామంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారి తరచుగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతుండడంతో చలించిపోయారు. ఆదివారం యువకులు స్వంత ఖర్చులతో మోరం పల్లిబంజర ప్రధాన సెంటర్ నుంచి మండల కేంద్రమైన బూర్గంపహాడ్ వైపునకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను పూడ్చారు. అధికారులు, రాజకీయ నాయకుల తీరుకు నిదర్శనంగా యువకులు చేపట్టిన కార్యక్రమానికి పలువురు ప్రశంసలు కురిపించారు. గుంతలను పూడ్చి ఆదర్శంగా నిలిచిన యువకులను గ్రామస్తులు



అభినందించారు. ఈ కార్యక్రమంలో మూల నరేందర్ రెడ్డి, కామిరెడ్డి కార్తీక్ రెడ్డి, బొబ్బాల శ్రీనివాసరెడ్డి, గుంటకల్లు వివేక్, అరిపినేని సాయి నరేంద్ర, మేడం వెంకట్రామిరెడ్డి, గుజ్జు రాజమహేందర్ రెడ్డి, కామిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ చార్జీల పెంపు మధ్య తరగతి ప్రజానీకంపై భారం

వేములపల్లి అక్టోబర్ 5 (జనంసాక్షి): ఆర్టీసీ బస్సు చార్జీల పెంపు నిర్ణయం సామాన్య మధ్య తరగతి పేదలపై పెనుబారం వుతుందని సిపిఎం వేములపల్లి మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ పండగల పేరుతోటి ప్రత్యేక బస్సులు నడిపి ఆర్టీసీ సామాన్య మధ్య తరగతి ప్రయాణికుల సొమ్ములను దోచు కోవడంభావ్యంకాదన్నారు. పండగల పేరుతో ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీల ను పెంచి పేద మధ్యతరగతి ప్రయాణి కుల జీవితా లతో ఆటలాడుకుంటు దన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవ లందిం చాల్సిన ఆర్టీసీ బస్ చార్జీలను పెంచి సామాన్య ప్రజానికం పై మోయలేని భారం వేయడం తగదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యాపార దృక్పథంతో ఆలో చించి ఆర్టీసీ బస్ చార్జీలను పెంచి సామాన్య ప్రయాణికులను ఇబ్బంది



పెట్టడం , చార్జీల రూపెన కోట్లాది రూపాయలు దోచుకోవడం సరైన పద్ధతి కాదన్నారు .ఆర్టీసీ నష్టాలతో నడుస్తుందని లాభాల్లోకి తీసుకురావడానికి ప్రత్యా మ్నాయ ఏర్పాటు చేసుకోవాలి తప్ప పేద మధ్యతరగతి ప్రజల జేబులు కొల్లగొట్టి బస్సు చార్జీలు పెంచి ప్రయాణికుల జేబులను నిలువు దోపిడీ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తక్షణమే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారుఈ సమావేశంలో సిపిఎం నాయకులు రొండి శ్రీనివాస్ కోడిరెక్క వెంకన్న, వడ్డగాని సైదులుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ పార్టీ అభ్యర్థులను కార్యకర్తలు కష్టపడి గెలిపించుకోవాలి

## ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్



**మర్రిగూడ, అక్టోబర్ 5 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ పార్టీ అభ్యర్థులను కార్యకర్తలు కష్టపడి గెలిపించుకోవాలి అని ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ అన్నారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేయాలని అదేవిధంగా పార్టీ నిర్ణయం మేరకు కార్యకర్తలు పని చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ కోరారు.కొండూరు గ్రామంలో ఆదివారం సిపిఐ గ్రామ నాయకులు ఆకల వెంకట్రామ్ పటేల్ అధ్యక్షత ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ మాట్లాడుతూత్వరలో జరగనున్న ఎన్నికలలో ఎంపీటీసీ,జడ్పిటిసి లు గా సిపిఐ అభ్యర్థులను,గ్రామ సర్పంచ్,వార్డు మెంబర్ గా సిపిఐ మద్దతుదారులను గెలిపించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వడ్డేమాన్ వెంకటయ్య,సహాయ కార్యదర్శి జరుపుల రామరాజు నాయక్,నాయకులు ఈద మారయ్య,బడేటి పెద్దయ్య,ఉప్పునూతల సత్తయ్య,ఆంబోతు నవీన్ నాయక్,మొకురోజు బిక్షపమ్మ, వడ్డేమాన్ రాములు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అస్థికలు నిమజ్జనం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి అస్థికలను వాడపల్లిలోని కృష్ణ,తుంగభద్ర, మూసి సంగమంలో ఆర్డీఆర్ కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నిమజ్జనం చేశారు.ఆదివారం వాడపల్లి క్షేత్రంలో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు కృష్ణానదిలో అస్థికలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఆర్ సోదరులు గోపాల్ రెడ్డి,కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,జెన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ.అంజద్ అలి, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి,అర్చకులు శ్రీరామకవచం నాగయ్య శాస్త్రి, కాశీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ టు ఫలితాలలో ఏ ఎస్ ఓ గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయం

## కంచర్ల సత్తి రెడ్డి నీ అభినందించిన దేవాలయ శాఖ కమిటీ

చౌటుప్పల్ అక్టోబర్ 5:(జనం సాక్షి) గ్రూప్ ఫలితాలు వెలివాడిన శుభ సందర్భంగా గ్రూప్ టు ఫలితాలలో మల్కాపురం గ్రామ నివాసి కంచర్ల రాజశేఖర్ రెడ్డి తండ్రి కంచర్ల సత్తి రెడ్డి ఏఎస్ఓ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ నియమితులైనందునా గ్రామంలో ఆదర్శంగా నిలిచి గ్రామ యువకులు స్ఫూర్తిగా తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించి ఉద్యోగాలు సాధించాలని కోరుకుంటూ ఆందోల్ మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ మోహన్ బాబు దేవస్థాన చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి ధర్మకర్తలు బుర్ర స్వామి గౌడ్,చిట్టెంపల్లి జంగయ్య , అత్తాపురం అంజిరెడ్డి , కంచర్ల ప్రవీణ్ రెడ్డి,సోమ రాఘవేందర్ రెడ్డి ,ఎలువర్తి రవీందర్ ,గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్ చారి , సంగం యాదమ్మ మల్లేష్ , పకీరు గణేష్ రెడ్డి ,చేపూరి మహేష్ ,ఈడుదుల పరమేష్ యాదవ్ ,పబ్బు కిరణ్ గౌడ్,గ్రామస్తులు ఈదూల మస్తాన్ యాదవ్ , కంచర్ల అశ్విన్ రెడ్డి , వల్లపు స్వామి యాదవ్ , పన్నాల మహేందర్ రెడ్డి , పాటి సురేందర్ రెడ్డి, పన్నాల శేషివర్ధన్ రెడ్డి, దేవాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# డిఎస్పీగా ఎన్నికైన రాహుల్‌కి లయన్స్ క్లబ్ ఘన సన్మానం..

నేరేడుచర్ల (జనంసాక్షి ) : లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో, క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్.యూసుఫ్ అధ్యక్షతన,ఇటీవల నిర్వహించిన గ్రూప్%-%1 పరీక్షల్లో డి.ఎస్.పి.గా ఎంపికైన దాసరి శ్రీనివాస్, సరితల కుమారుడు దాసరి రాహుల్ కి ఘన సన్మాన చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ బట్టు మధు, లయన్ చల్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ,చిన్న వయసులోనే గ్రూప్%-%1లో ఉత్తీర్ణత సాధించడం ఎంతో గొప్ప విషయం.రాహుల్ పట్టుదల,క్రమశిక్షణ, లక్ష్యసాధనకు ప్రతీక.యువత ఆయనను ఆదర్శంగా తీసుకోని లక్ష్యాలను చేరుకోవాలని" అని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు,చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి, కొప్పుల రంగారెడ్డి, రావులపల్లి ప్రసాద్, పూర్వ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్,కందిబండ శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, శంకరాచారి,మాజీ కౌన్సిలర్ నాగయ్య,చింతమల్ల సైదులు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే వారికి జేఏసీ మద్దతులి



ఆత్మకూర్ ఎస్ (జనంసాక్షి ) : గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించి ప్రజా సంక్షేమం కోసం కట్టుబడే వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో జేఏసీ మద్దతు ఉంటుందని సామాజిక జేఏసీ మండల జేఏసీ చైర్మన్ భూపతి రాములు తెలిపారు. ఆదివారం నెమ్మికల్ %ంజ% ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల జేఏసీ ముఖ్య కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రజా ప్రతినిధులు రాజకీయాల పేరుతో పార్టీలు వారి ఆస్తులు తప్ప ప్రజలను పట్టించుకొనే వారు లేకుండా పోయారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమం, మౌళిక వసతుల కల్పన కోసం కట్టుబడే వారు ఏ పార్టీ వారైనా జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. త్వరలో గ్రామాల్లో నెలకొన్న సమస్యల సాధనకు జేఏసీ అఖిల పక్షాల, యువజన మహిళా సంఘాల మద్దతు తో పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. అవసరం అయిన చోట ఎన్నికల పోటీకి దిగుతుందని తెలిపారు. ప్రజల కు సేవ చేయాలన్న దృక్పథం ఉన్న వారు జేఏసీ మద్దతు గా కలిసి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దొంతగాని కర్ణాకర్, గంపల కృపాకర్, నల్లగొండ నాగయ్య, నాయిని నాగరాజు, గుండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

## మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, అక్టోబర్ 5(జనం సాక్షి)** మాజీ కేంద్రమంత్రి తెలంగాణ రాష్ట్ర తొలి దశ, మలిదశ ఉద్యమ నేత శ్రీ గడ్డం వెంకటస్వామి (కాక ) సేవలు చిరస్మరణీయమని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఈరోజు గడ్డం వెంకటస్వామి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని వెంకట స్వామి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదిగి కేంద్ర మంత్రిగా ఏఐసీసీ కీలక నేతగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నేత వెంకటస్వామి అని, సి డబ్ల్యూ సి సభ్యునిగా పార్టీలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తీర్మానం చేయించి రాష్ట్ర ఏర్పాటుకు కీలక పాత్ర పోషించిన నేత వెంకటస్వామి అని ముఖ్యంగా పేద దళిత కార్మిక రంగంలోని ప్రజలకు ఎనలేని సేవలు చేసిన గడ్డం వెంకటస్వామి వారి గుండెల్లో ఎప్పటికీ ఉంటారని వెంకట స్వామి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, చుక్క స్వామి, కొండపురం గణేష్, దేవరకొండ మహేష్, ఎండి షరీఫ్, నాయిని ప్రవీణ్ కుమార్, సాల్వేర్ ఉపేందర్, గ్యాస్ చిన్న ,డాకురి ప్రకాష్, శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# యేసు ప్రభువు దీవెనలు ప్రజలందరిపై ఉండాలి : పాస్టర్ సునీల్ కుమార్





కొండమల్లేపల్లి, అక్టోబర్ 5 (జనంసాక్షి): యేసు ప్రభువు పవిత్రమైన దీవెనలు ప్రజలందరిపై ఉండాలని యేసు ప్రభువు తన బోధనల ద్వారా ప్రపంచంలో శాంతిని నెలకొల్పాడని పాస్టర్ సునీల్ కుమార్ అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి హొరేబు పెంతెకొస్తు ప్రార్థన మందిరంలో సంఘ సంక్షేమాభివృద్ధి కూడికల సమావేశాలు విజయవంతంగా జరిగాయని అన్నారు. సంఘ సంక్షేమాభివృద్ధి కూడికల సమావేశాన్ని ఉద్దేశించి పాస్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ శాంతియుతంగా జీవితం గడపాలని మోసం, అబద్ధాలు, అక్రమాలు, అన్యాయాల నుండి దూరంగా ఉండాలని పరులకు సేవ చేసే గుణాన్ని అలవాటు చేసుకోవాలని యేసు ప్రభువు సూచించిన పద్ధతులల్లో జీవనం గడపాలని అన్నారు. యేసు క్రీస్తు ప్రభువు ద్వారా శాంతి, సమాధానం కలగాలని దేశ ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని దేవుని ప్రార్థించామన్నారు. దేశ నాయకులకు, అధికారులకు మంచి పరిపాలన అందించే విధంగా ప్రభువు వారికి మంచి జ్ఞానం ప్రసాదించాలని దేశంలో యువత పెడద్రోవ పడకుండా, మహిళలకు రక్షణ కల్పించాలని అన్నారు. సకాలంలో వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని యేసు ప్రభువును ప్రార్థించామన్నారు. క్రైస్తవ సోదరులందరూ సమాజ నిర్మాణంలో ఆదర్శవంతులుగా ఉండాలన్నారు. నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగు వారిని కూడా ప్రేమించమని క్రీస్తు బోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో పాస్టర్ అక్షయ్, పాస్టర్ ఇమ్మానుయేల్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కోలాటాల నడుమ దుర్గామాత దేవి నిమగ్న మహోత్సవం

### అమ్మవారి వేషధారణలో బాలికలు

**ఆళ్లపల్లి మండలం అక్టోబర్ 5 (జనంసాక్షి)**
మర్కోడు గ్రామపంచాయతీ లోని దుర్గమ్మ గుడి దగ్గర కొలువై ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి నిమగ్న మహోత్సవం సందర్భంగా అమ్మవారి వేషధారణలతో బాలికలు చూడ ముచ్చటగా ఆకర్షించారు ఆళ్లపల్లి కోలాటాల బృందం ఆడుతూ పాడుతూ అమ్మవారి నిమగ్న మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అన్నదాన కార్యక్రమానికి వ్యాపారవేశాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భక్తులుపాల్గొన్నారు.

## ఘనంగ కనకదుర్గమ్మ ఊరేగింపు వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 5 (జనంసాక్షి)**
దేవి శరన్నవ రాత్రులు సందర్భంగా కనక దుర్గమ్మను నవ రాత్రులు పూజించి భక్తులు చివరి రోజు ఎంతో ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహించారు. రాజపురం గ్రామంలో మెదర్ బజార్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన కనక దుర్గమ్మ చివరి రోజు ఆదివారం ఆ వీధి మహిళలు,పురుషులు అంత ఏక రూప దుస్తులు ధరించి సాంప్రదాయ నృత్యాలతో కనకదుర్గమ్మ ఊరేగింపు చేశారు. కనక దుర్గమ్మ ను ఆ వీధిలో నవ వసంతాలు పూర్తి చేసుకొని ఈ సంవత్సరం నవరాత్రులు పూర్తి చేసుకోవడంతో యువకులు ఎంతో ఉత్సాహంగా దసరా ఉత్సవాలను నిర్వహించారు. బతుకమ్మ చివరి రోజు బతుకమ్మ పోటీలు నిర్వహించడం 9 మంది మహిళలకు బతుకమ్మ చీరెలు అందించడం అన్నదాన కార్యక్రమం నిర్వహించి సుమారు 800 మందికి అన్నదానం చేయడం బజన కార్య క్రమాలు చేపట్టడం యువతి యువకులు ఆటపాటలతో ఎంతో ఉత్సాహం గా నవరాత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాధాలు పంపిణీ చేసి చివరి రోజు ఊరేగింపు చేసి స్థానిక రాముడు చెరువులో పోయి రావమ్మా కనకదుర్గమ్మ అంటు నిమజ్జన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్, నవ్య, లక్ష్మి, నర్మద, శ్రీదేవి, విజయ, లక్ష్మి నారాయణ, రవి, తరుణ్, సోమయ్య, చెన్నారావు, వెంకటేశ్వర్లు, కిట్టు, సోని, వెంకటలక్ష్మి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి

**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 5 (జనంసాక్షి)**
మండల పరిధిలోని రాజపురం గ్రామంలో పుచ్చకాయలు వారి వివాహ వేడుకకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ,మువ్వా విజయ్ బాబు హాజరు అయి నూతన వధూవరులు అయిన సురేందర్ రెడ్డి,కావ్య శ్రీ దంపతలును ఆశీర్వదించారు. రాష్ట్ర మంత్రి స్థానిక శాసన సభ్యులు మువ్వా విజయ్ బాబు వచ్చి మా చిన్నారులను ఆశీర్వదించడం చాల సంతోషంగా ఉందని వరుడు తల్లి తండ్రులు గణపతి రెడ్డి,మంగతాయారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటరామిరెడ్డి, దుబాకుల రాము,పర్స వెంకట్,పుచ్చకాయలు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### ప్రధాని మోదీ నుంచి అవార్డు అందుకున్న

# శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి పల్లవి

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 05 (జనంసాక్షి) :**
ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శనివారం జరిగిన 'కౌశల్ దీక్షాంత్ సమారోహ్' కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగ విద్యార్థిని తాళ్లూరి పల్లవి కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా అవార్డును ప్రదానం చేశారు. ఆదివారంఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ పల్లవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (AIPA) విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా ఎంపికై ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకుందని, దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల పెంపుదల కోసం ప్రధానమంత్రి ప్రారంభించిన PM-SETU (Prime Minister Skill Empowerment Through Upskilling) కార్యక్రమంలో భాగంగా ఈ అవార్డులు ప్రదానం జరిగిందన్నారు. శ్రీ చైతన్య విద్యార్థి దేశ స్థాయిలో అవార్డును స్వీకరించడం మా కళాశాలకు గర్వకారణంగా ఉందని, ఈ అవార్డు రావడం కళాశాల లోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తి నిచ్చే సంఘటన అని అన్నారు. ఈ సందర్భంగా పల్లవి తల్లితండ్రులను అభినందనలు తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సాయి గీతిక మాట్లాడుతూ పల్లవి సాధించిన ఈ అవార్డు ఆమె కృషి మరియు




కళాశాల అకాడెమిక్ ఎక్సలెన్స్‌కు ప్రతీక అని విద్యార్థులు కొత్త సాంకేతిక రంగాల్లో పరిశోధనాత్మక దృష్టితో ముందుకు సాగాలని మేము ప్రోత్సహిస్తున్నాము అని అన్నారు. మా కళాశాలలో విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే నూతన టెక్నాలజీలపై నిపుణుల శిక్షణతో ఇస్తున్నాము అని, పల్లవి ఈ అవార్డు సాధనకు ఇది నిదర్శనం అని చెప్పారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించ డానికి శ్రీ చైతన్య ఎల్లప్పుడూ ముందుంటుంది అని ఈ విజయంని మిగతా విద్యార్థులు ఆదర్శవంతం గా తీసుకొని జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటే విధంగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, కొత్త సాంకే తికతలను నేర్చుకుంటూ ముందుకు సాగితే అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చాటగలరు అని దానికి నిదర్శనం పల్లవి శ్రీ చైతన్య ప్రతిష్ఠను దేశ స్థాయికి తీసుకెళ్ళింది అని, విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు మేము నిరంతరం కృషి చేస్తున్నాము అని, విద్యార్థులు టెక్నికల్ నైపుణ్యాలతో పాటు ఇంటర్వ్యూలు, ప్రాజెక్ట్ ప్రెజెంటేషన్లలో కూడా మెరుగైన పనితీరును కనబరిచేలా నిరంతరం ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, అకాడమిక్ డీన్ డాక్టర్ వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,ఏ జి మ్ బ్రహ్మం, పాలిటెక్నిక్ ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ప్రణతి,డాక్టర్ జ్యోతి, శ్రీ కుమార్ పాల్గొన్నారు.

# వర్షాలు అధికంగా కురిసి చెరువు నిండడం చాలా ఆనందంగా ఉంది

### జానకమ్మ చెరువు కట్ట మైసమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్ 5.( జనం సాక్షి ):
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జానకమ్మ చెరువు ఇటీవల కురిసిన భారీవర్షలకు చెరువు నిండి అలుగు పోస్తున్నది. ఈ నేపథ్యంలో స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ చెరువు కట్ట పైన ఉన్న కట్ట మైసమ్మ గుడి వద్ద గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం కట్ట మైసమ్మకు మేకను బలిగా ఇచ్చారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్నాళ్లుగా మండల కేంద్రంలో వర్షాలు కురువక వ్యవసాయానికి త్రాగునీరుకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి ఈ సంవత్సరము వర్షాలు అధికంగా కురిసి చెరువు నిండడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి బుచ్చయ్య గౌడ్,చిలువేరు ముత్యాలు,ఉప్పల ఆంజనేయులు,ఏపూరి సతీష్,రాపర్తి సంతోష్ గౌడ్,రాపర్తి కరుణాకర్ గౌడ్,చిలివేరు బుగ్గ రాములు,సూరపెల్లి వెంకటేశం,బొమ్మగోని రమేష్ గౌడ్,చిలువేరు శంకర్,రాచకొండ గిరి,కురిమిద్ద గోపాల్,చెరుకుపల్లి శివ,పల్లె ఆనంద్ గౌడ్,నల్ల బోతు సైదులు,బైకని అశోక్ యాదవ్,గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.















సూర్యాపేట మున్సిపాలిటీ 48వ వార్డు మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, నాయకులు..

# స్థానిక సంస్థలఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించిసత్తాచాటాలి

## బిఆర్ఎస్ నాయకులు మోసిన్ అలీ, పోకల రాజు బాబయ్య, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, సైదులు, రాములు గౌడ్, వెంకట్ రెడ్డి

మాద్గులపల్లి అక్టోబర్ 5 (జనంసాక్షి): అమలకు సాధ్యంకానీ 420 అబద్ధపు హామీలను ఇచ్చే మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ద్వంద నీతిని ఎండగట్టి స్థానిక సంస్థలఎన్నికలలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని భారత రాష్ట్ర సమితి మాద్గులపల్లి మండలనాయకులు మహమ్మద్ మోసిన్ అలీ, పాలుట్ల బాబయ్య, పోకల రాజు, నిమ్మల నవీన్ రెడ్డి, సూది రెడ్డి శ్రీనివాసరెడ్డి, పగిళ్ల సైదులు, జెరిపోతుల రాములు గౌడ్, మారుతి వెంకట్ రెడ్డి, లు పిలుపునిచ్చారు .స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని ఆదివారం మండల ఇందుగుల గ్రామంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండల భారత రాష్ట్ర సమితి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల, గ్రామ కమిటి కార్యకర్తలనుద్దేశించి వారు మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికలలో వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు,సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఇందుకు కార్యకర్తలందరు సమష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరముందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని, రాత్రిబవంళ్లు కష్టపడి పనిచేస్తేనే మన నిర్దేశించుకున్నలక్ష్యాన్నిచేరుకుంటామన్నారు , స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బిఆర్ఎస్ గెలువకుండా కార్యకర్తలను ఇబ్బంది పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులకు గురిచేసే అవకాశమున్నదన్నారు. మనమంతా ధైర్యంగా ముందుకెళ్లి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని



ఆయన తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడి నిబద్ధతతో పనిచేసే నాయకులను కార్యకర్తలను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులుగానిలబెట్టాలనిసూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పుచేశామని ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారని,అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలుచేయలేదని,ముఖ్యంగా రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారని ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి సహకార సంఘాల ఎదుటనిలబడుతున్నారనిఆయన పేర్కొన్నారు. ఆసరా పింఛన్లు పెంచలేదని, రుణమాఫీ చేయలేదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదన్నారు. కోర్టు ఆదేశాలతోనే ఎన్నికల నిర్వహణకు ముందుకొచ్చిందని, ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని, పంతాలకు వెళ్లకుండా పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు హితబోధ చేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు డైరెక్టర్లు, ఉపసర్పంచులు మండల గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామన్నపేట,అక్టోబర్ 5 (జనంసాక్షి):** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన బలికే లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆయన తరపున ఎడ్ల నరేందర్ రెడ్డి 5000 రూపాయలు, ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇడెం శ్రీనివాస్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి, తలారి నరసింహ, బలికే నరసింహ, మంగ శ్రీశైలం, బలికే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# షేక్ బాలసైదా కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**మునగాల, అక్టోబర్ 05(జనంసాక్షి):** నరసింహులగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ క్రియాశీలక నాయకులు షేక్ బాలసైదా మృతి పార్టీకి తీరని లోటని, షేక్ బాలసైదా కుటుంబ సభ్యులకు కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ 35 వేల 5 వందల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.



కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నాగుల్ మీరా, మాజీ సర్పంచ్ ప్రమీల, మంగయ్య, లక్ష్మీనారాయణ, సుధాకర్ రెడ్డి, హనుమయ్య, కోటేష్, శ్రీనివాస్, రాంబాబు, వెంకటేశ్వర్లు, నవీన్, లింగస్వామి, నగేష్, గోపిరెడ్డి, సందీప్, హరీష్, సతీష్, శ్రీకాంత్, యు. శ్రీనివాస్ తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

# శ్రీవాసవి సేవాసమితి ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): శ్రీవాసవి సేవాసమితి ద్వారా జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీవాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సాయినగర్ శ్రీవాసవి ఎన్ క్లేవ్ లో గల సంఘ జిల్లా



కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల క్రితం వనపర్తిలో పూరి సురేష్ ఏర్పాటు చేసిన శ్రీవాసవి సేవాసమితి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సామాజిక సేవలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించిన కరోనా సమయంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో సుమారు 50 వేల మందికి ఆనందయ్య మందు పంపిణీ చేసినట్లు తెలిపారు.మొట్టమొదటి సారిగా సూర్యాపేట జిల్లాలో శ్రీ వాసవి సేవాసమితి ద్వారా పేద ఆర్యవైశ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించనున్నట్లు తెలిపారు.నేటి యువత స్వచ్ఛంద సంస్థలలో సభ్యులుగా చేరి సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సోమా ప్రవీణ్,శ్రీరంగం రమేష్,తోట అరుణ్ కుమార్, అనంతుల రాజేశ్వర్, దేవరశెట్టి నాగరాజు,కొండా అనిల్ కుమార్,చందా రాజశేఖర్, కుంచపర్తి రాజశేఖర్, తాటిశెట్టి హనుమంతు, కలకోటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం

**మిర్యాలగూడ అక్టోబర్ 05,( జనం సాక్షి)** పట్టణంలోని షాబునగర్ కి చెందిన షేక్ ముజీబ్ (23) అనే యువకుడు కనిపించకుండా పోయినట్లు అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి ఆదివారం తెలిపారు. ఈనెల 1వ తారీఖున ఇంట్లో స్వల్ప వాగ్వాదం జరగటంతో బయటికి వెళ్లిపోయాడని అప్పటినుంచి ఇంటికి తిరిగి రాకపోవడంతో, బంధువుల ఇల్లు, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని,ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

